


# వర్షించని మేఘాలు

"రవికాంత్"



ఏమండీ! అబ్బాయికి ఉత్తరం వ్రాశారాఅన్నారు ఆదిలక్ష్మమ్మగారు వంటయింటి నుండి చెయ్యితుడుచుకుంటూ వస్తూ. రంగనాథంగారు ఏమీ పట్టనట్లు దినపత్రిక చదవడంలో నిమగ్నులయి వున్నారు.

ఏమండోయ్! మిమ్మల్నే అని హెచ్చరించింది ఆదిలక్ష్మమ్మగారు ఊఁ.....మూడవ ప్రపంచ యుద్ధం వచ్చేటట్టుంది అన్నారు పేపరు ప్రక్కకుపెట్టి కళ్ళజోడుమీదకు నెట్టుతూ.

ఆఁ నేనెప్పుడు మాట్లాడినా మూడవ ప్రపంచ యుద్ధం జరుగుతుందంటారు పోనీనేనికమాట్లాడను లెండి.

అదికాదే, నిజంగా మూడవ ప్రపంచయుద్ధం వచ్చేటట్టుంది. రష్యా, అమెరికాలు అప్పుడే ఒకళ్ళనొకళ్ళు పొడుచుకోవటం మొదలు పెట్టారట. అందుకు అంటున్నాకాని నిన్నేమీ కాదు. మీ ఆడవాళ్ళంతా యింతే అన్నీ మీద వేసుకుని కన్నీళ్ళు [illegible] పలికించేస్తారు.

సరే ఇప్పుడే రాసి పడేస్తా. ఇక రేపు ఉదయిం రాద్దామంటే వెధవగొడవ, యీ రైళ్ళొకటి వేళలు మారడం కాదుగాని తెల్లవారేసరికి మరేం పనిలేనట్లు పోస్టువాళ్ళు ఉత్తరాలు తీసేస్తారు. మళ్ళీమర్నాడే గాని వెళ్ళవు. చూడండి.

ఏమండీ! యీ శలవుల్లో అబ్బాయికి పెళ్ళి చేస్తే.

ఎవరితో?

అదేనండీ, మీరు మరీను. మా అన్నయ్య కూతురు కమలుందిగా. అది యీయేడే బియ్యే పరీక్షకు కూర్చుందట. యిద్దరికీ పెళ్ళిచేస్తే హాయిగా మనం కృష్ణారామా అంటూఅని కూర్చోవచ్చు. అప్పుడే కృష్ణారామ ఏమిటే? యింకా మొన్ననేకదా ఏభయ్యోపడిలో పడ్డాను.

పదేళ్ళనుండి యింకా పందొమ్మిదవ జన్మదినోత్సవమే జరుపుకుంటున్న సినీతారల్లా, మీకు యింకా మరీచిన్నవాళ్ళ మవుదామనిపిస్తున్నదా ఏం? పోనిస్తురూ, మరీను.

ఇంతకీ అబ్బాయి ఏమంటాడో ఈపెళ్లికి.

ఏమంటాడేం? చక్కనిచుక్క, బాగా ఆస్తి వుంది. ఒక్కర్తే మరదలు. యిద్దరూ చదువుకుంటున్నారు. కమల పుట్టినప్పుడే నిశ్చయమైపోయింది ప్రకాశం పెళ్లామని. యిప్పుడు వారింటికెవరెళ్లినా, నా కుశల ప్రశ్నలలో ప్రకాశం పెళ్లామేదని లడుగుతారటగాని, మాటవరసకేనా కమలేదనరట లప్పయ్యకూడ చాలా తొందర పడుతున్నాడండీ.

అందరికన్నా నీ తొందర ఎక్కువగావుందే. యింతకీ అబ్బాయి ఎవరినైనా ప్రేమించి వారివెనకాల తిరుగుతున్నాడేమో. యిప్పటి కాలేజీ చదువులేయింత. ప్రేమ, ప్రేమ అనీ సాగినన్నాళ్ళు సాగడము సుఖాంతమైంతే ఇర్వాలేదుగాని లేకపోతే ఎవరో ఒకరి ఆత్మహత్య తప్పదు.

మనబ్బాయి అలా కల్పించినవాళ్ళందరివెనక తిరిగేంత వెర్రివాడు కాదండీ. వాడికీ కమలంటే ఎంతో యిష్టం. దాని పేరుచెపితే యిట్టే సిగ్గుపడి ముడుచుకు పోతాడు.

సరే. యింతకీ వుత్తరం రాస్తున్నా కనుక వొచ్చాక చూదాం మిగతా విషయాలు.

• • •

ఏమిటోయ్? ప్రకాశం, చిత్రలేఖనం ఎప్పుడు నేర్చావు? అంత తన్మయత్వం పొందుతున్నావేమిటి? కొంపతీసి ఆమె నీ వూహాసుందరా లేక ఉబుసుపోకకు వేసిన పిచ్చిగీతలా? పరీక్షలింకా నెల్లాళ్ళ మాత్రమేనని తెలుసా?

చంపావ్ పో! పురిటిలోనే సంధికొట్టింది. నోటికొచ్చినట్లు వాగకపోతే నోరుమూసుకొని అదేమిటని అడగరాదూ ఆదిలోనే హంసపాదు పెట్టకుండా అంతాచెబుదునుకదా. సరేకాని శంకర్ యీ చిత్రం మన కాలేజీలో ......యింకా మన డిపార్ట్మెంటులో.. .....

ఆఁ యింకా మన క్లాసులో, నీహృదయంలో యింకా లోతుకు పోతే నాకేం తెలుస్తుంది. నీ అంతర్యంలో అంతరార్థం.

అబ్బ! వుండహోయ్, యీ చిత్రం ఏ అమ్మాయిని పోలివుంటుందో చెబుదూ.

ఆ చిత్రం కనీసం ఒకనలుగురైదుగురికైనా పోలివుంటుందని నా నమ్మకం.

శంకర్, నేను సిన్సియర్‌గా అడుగుతూంటే యిదేనా సమాధానం.

చాల్లే చాలా సంతోషించాం.

ఒరే బ్రదర్, అప్పుడే కోప్పడకు వూహామాత్రుడివి నీకే అది అర్థమవాలి కాని నా లాంటివాడికేం అర్థమవుతుంది. నీవే చెప్పు నేనూ సంతోషిస్తా.

అయితే నన్నే చెప్పమంటావా, సిగ్గేస్తోందిరా!

అయితే చెప్పవా?

ఊహు.

లయితే నేపోతా, నీసుందరితో నువ్వుహాయిగా తిరుగ వూహాలోకంలో తేలిపో.

లంత కోపమెందుకూ? అయితే చెప్తుతా విను. మా జూనియర్ క్లాస్‌లో చూశావా ఆ........

మరిక ఆ వర్ణనంతా కట్టిపెట్టి చక్కగా, సూటిగా నీ ఏకైక (యిప్పటికి) ప్రేమరాసి పేరు సవిస్తరముగా వివరించునది.

అంతే నంటావా?

అంతే.

అదే, మన......మన ల.. .లి త.

అలారా—దారికి, అయితే యిదా యిన్నాళ్ళా మీ సమావేశాల ఫలితం.

ఆదికాదోయ్, పాపం కొంచెం నోట్సులు అవీ అడుగుతే యిచ్చే వాడిని, అదీ కాక ఏదోచాలా దూరపు బంధుత్వం వుందని అందరూ అంటుంటే అదీ కలిసి వస్తుందని ఎలాగా మాట్లాడుతూ 5—10 నిమిషాలేమని ఒక్కొక్కప్పుడు అరగంటకూడా మాట్లాడుతూండే వాడిని, అనుమానం తగలకుండా, యిష్టంలేక పోయినా మిగతా వాళ్ళతో కూడా అప్పుడప్పుడు.....నువ్వెక్కడ దేవాంతకుడివి అలవాటుపడ్డ ప్రాణం కదా యిట్టే పట్టేసేవు.

ప్రకాశం! అన్నట్లు నేవచ్చిన పనిమరచాను. యీవేళ సినిమా ప్రోగ్రాం వేశాం. అంచేత త్వరగా తయారవ్.

మనమొక్కళ్లమే !

కాకపోతే? యింకా మనకి తోడులేదు కదుటోయ్, కొన్నాళ్లదాకా ఒంటరి బ్రతుకు రాసిపెట్టి వుంది. తర్వాత ఎలాగా ఎవరి రిక్షావాళ్లో చూసుకుంటాము. అంతవరకు మనలో మనమే.

అంతేనంటావా మరెవరూ రా రా?

యింకెవరు ? ప్రసాద్ కొన్ని క్షణాలలో వస్తాడు.

ఒ! అదా. అన్నట్టు మరి మీరొక్కరూ రారుగా, మీ వూహాసుందరి ( సజీవంగా ) కూడా బయలు దేరాలన్న మాట నీరొట్టె విరిగి నేతిలో పడ్డాది. మీవాళ్ళకూడా ఆసినిమాకే, యీఆటకే యీరోజే ఒకరిద్దరు ప్రియసఖులతో బయలు దేరుతున్నట్లు అ ( న ) ధికార వార్త. వెంటనే ఒయల్దేరు భాయ్. ఆలస్యం చెయ్యక.

బ్లూటీడ్ పాంట్ మీద తెల్లని ఫుల్ షర్టు వేస్తే ఎలా వుంటుందంటావ్ ?.

బ్రహ్మాండంగా వుంటుంది. హాల్లో మగాళ్ళంతా నీకేసి ఆడవాళ్లంతా ఆమెకేసి కన్నార్పకుండా సినిమా అయినా మాని చూస్తారు.

( ప్రసాద్‌వస్తూనే ) ఆహా ఏమి సుదినము. నిజంగా నవమన్మథునిలాగున్నావ్ కాని ఒక్కటే వాలకున్న పుష్‌లేదు నీకు, అందుకే వూహాలోకంలో మాత్రమే సంచరిస్తుంటావ్. ఏమయితే నేం ఎక్కని అమ్మాయినే పట్టావు.

ఆ..ళ్ళు....పళ్ళు....అజంతా శిల్పంలాంటి తీర్చి దిద్దిన నీకోసమేనను కొంటున్న విగ్రహం. యింతకీ అదృష్టవంతుడివి పో!.

ఎక్కడా వీడు—వీడూ ఆ అమ్మాయిమీదే కన్నేసినట్లుంది. వీడిమీదొక కన్నేసి వుంచాలను కున్నాడు ప్రకాశం.

యిక ఆట ప్రారంభమవుతుందనగా లలిత, మరిద్దరు స్నేహితులతో సహా హాలులో ఒడుగెట్టింది.

నిజంగా వస్తుందోరాదో, రాకపోతే వీడితో ఎలా చెప్పుకోవడం అని ఆలోచిస్తున్న శంకరం ఆమెను చూడగానే హమ్మయ్య అని పూర్తిగా శ్వాస పీల్చాడు.

ఏమోయ్ ప్రకాశం! హాలంతా అలా వెతికేస్తున్నావేమిటి ? మీవాళ్ళక్కడ వున్నారుగా.

చాల్లేవోయ్, అప్పుడే చూశాలె యింకేమయినా పైన కిట్టుబాటవుతుందేమోనని, సినిమా ఎలా గున్నా హాల్లో మనడబ్బులు కిట్టుబాటయితే అదే చాలు. అదేమిటి? యీ సినిమాలో నీ అభిమానతారలు లేరా?

లేరు.

అసలు తెలుగు ఫీల్డులోనే లేరా?

లేకేం ఒకటో అరో వున్నారు.

హిందీ చిత్రరంగంలోనో?

చాలావుంది.

హరినీ...నీఆశకి అంతే లేనట్లుంది. యీ మధ్య హిందీఫీల్డులోకెళ్లిందే నీ మనోవిహంగం.

ఎందెందు వెదకి చూచిన అందందే హిందీ పాటలు, యీమధ్య కుర్రాళ్లంతా కాలేజీలెగగొట్టికూడా క్రికెట్ కామెంటురీ వింటున్నట్టు నాకు కూడా ఒక్కసారి హిందీ పాటలమీద ఆసక్తి ఎక్కువయింది. అదీకాక వాళ్ళ పిల్లల తల్లులయినా యింకా గ్లామరస్‌గా వుంటారు. మనవాళ్లనాలుగు డబ్బులు చేరే సరికి ఎందుకూ పనికిరాకుండా తయారవుతారు.

• • •

ఉదయం తొమ్మిదిన్నరకి శంకరం, ప్రసాద్ యిద్దరూ ప్రకాశం రూముకి వచ్చి ఏమిటోయ్! యింకా తెమలలేదు అన్నారు.

యిదిగో, అయిపోయింది యింక బయలు దేరడమే. రూము తాళం వేసుకొని ముగ్గురూ దిగబోతుండగా లలిత చెంగు,చెంగున దూకుతూ వస్తున్న లేడిలా వడిగా వీరిని దాటి పోయింది.

ప్రకాశం ఒక్క క్షణం చైతన్యరహితుడుగా వుండిపోయాడు అబ్బా! మీవాళ్ళ చాలా ఏక్టివ్‌గా వుంటారోయ్ ప్రకాశం అన్నా రిద్దరూ.

మూడు వేళ్ల వెడల్పున మెరిసే పోతున్న జరీ బ్లూ చీర, వెతుకొక్కరలేకుండా పైభాగం పకడ్బందీ చేసిన తెల్లని స్క్వేర్ కట్ జాకట్టు తలనిండా పూలు, నిండా కాటుకతో తీర్చి దిద్దిన కళ్ళు, చూడగానే కొట్టొస్తున్నట్లున్ననుదుటి తిలకం—హంసలను కూడా పోటీనుండి విరమింప చేసే వయ్యారం, ఆహా!ఆనాటి దేవతా స్త్రీలలో యిటు వంటి వ్యాచింగుడ్రెస్సు మేకప్ వుండేదంటారా? టిపికల్ కాలేజీగర్ల్‌లా లేదూ? చెప్పండోయ్?

యీకాలేజీలో ఏ ఆడపురుగుని బ్రతికి బయటపడనివ్వవేమిటి? యింకనీకవిత్వాన్ని ఆపియింకా పరీక్షలు నెల్లాళ్లున్నాయి శ్రద్ధగా చదువుకో.

• • •

ఏమీ తోచలేదల్లేవుంది చల్లగాలికి కాబోలు వరండాలో లలిత నిలబడివుంది. ఆమెను చూచి కూడా చూడనట్లే తనే ముందెందుకు పలుకరించాలని తలదించుకు పోతున్నాడు ప్రకాశం.

ఏమండోయ్. . . .

ఎంత మధురంగా వుందీపిలుపు నవవసంత గమనాన్ని సూచిస్తూ వెయ్యికోయిలలు ఒక్కసారి కూసినట్టుంది. అప్పుడే పలుకుతే ఎలా మరొక్కసారి కూసినట్లుంది ఈసారి పిలుస్తుందేమో.

ఏమండీ, రావుగారు మిమ్మల్నే.

మరొక్కసారి ఆమధురానురాగపు పిలుపు హృదయాంతరాళంలో ప్రవేశించి తీర్చ్ రికార్డయ్యాక, వెను తిరిగి,అయాంసారీ, మీరు నన్నేనా పిలుస్తూంట.

బలేవారే, యింకెవరున్నారిక్కడ, కాకపోయినా మరోకసారి పిలిపించుకుందామని మక్కువగా వున్నట్లుంది.

ఆఁ మీరు బిజీగావున్నట్లున్నారు.

ఆఁ ఏముందిలెండి ఎప్పుడూ బిజియే. మన ఎసో.ఏషన్ వార్షికోత్సవము రెండురోజుల్లో జరుగుతుంది, అందుకు తగుసన్నాహాలు చేస్తూండడం మూలాన కొంచెం తీరుబాటు లేకుండా వుంది. అన్నట్లు. . . . .మీరుబాగా పాడతారుట, మన ఎసోసియేషన్‌కి ఓ చిన్నప్రోగ్రా మివ్వకూడదూ ?

అంత ప్రోగ్రామిచ్చే విద్వత్తు లేదండి, నలుగురూ నవ్వుతారు కూడాను.

అలాగని మానేస్తారా. నాలుగుచోట్ల ధైర్యం చేసి పాడితే ఆదే సాధకం అవుతుంది. అప్పుడు గానకళానిధి, అపర సరస్వతి యింకా యింకా. .. యికచూచుకోండి. అప్పుడు మేము జ్ఞాపకముంటామా ?

చాలు మీవేళాకోళంగాని, మీకు శాస్త్రీయ సంగీతంలో చాలా ఆసక్తి వుందని విన్నానలెండి. యిప్పుడు కాదుగాని అవకాశం కలిసినప్పుడు మీకు వినిపిస్తాలెండి.

చాలా థాంక్స్.. .యింతే. అప్పుడే వెళ్లిపోతే ఎలాగ. ఎలాగోమరి కొంతసేపు మాట్లాడాలి. ఏమిటి మాట్లాడడం ? ఆఁ ఎలా చదువుతున్నారు. పరీక్షలు దగ్గర పడుతున్నాయికదా !

ఏదో నాకాలం చదువు. అంతబాగా చదవడం లేదు. అంతబాగా చదకపోయినా ఒక్కసారి చదివే సరికి వెంటనే గ్రహించేశక్తి మీకుంది. అందుకే మార్కులు బాగావస్తూంటాయి.

ఏదో అంతా మీ అభిమానంచేత అంటున్నారుకాని, నాకు అంత తెలివితేటలు లేవండి. కాకపోయినా ఎంతచదివినా ఉద్యోగం చెయ్యాలా ఏమన్నానా? పెళ్లయిన వెంటనే వంటపొయ్యి కదండీ.

అదయినా ఎంతకాదు. ఫామిలీ అంటే ఒక కాటేజ్ యిండస్ట్రీలాటిది. దానికీ ఒకడైరెక్టరు కావాలి. అదిమీరు నిర్వర్తించ వచ్చుగా. చాలా సేపు మిమ్మల్ని డిటైన్ చేశానండి. యిలా ఎక్కువసేపు మాట్లాడుతే అంతా అపార్థం చేసుకుంటారేమో,

ఇంతలో ప్రసాద్ చిన్నపాడిదగ్గు దగ్గుతూ వారిప్రక్కనుండి పోయాడు.

ఎవరేమి అపార్థం చేసికొన్నా మనము ఒకరినొకరు సరిగా అర్థంచేసికొంటే ఒకరిని నే ఖాతరు చెయ్యను అంది లలిత. జబ్బుమొదట్లో వున్నప్పుడే త్రుంచెయ్యాలి కాని, ముదిరిపోతే మళ్లీ తగ్గడం సాధ్యం కాదు. అంతెందుకు ఒకామె ఎవరయినా అప్టుడేట్‌గా హెయిర్‌డ్రెస్ చేసికొని అంగుళం మందాన కోటాకొట్టి అవయవ సౌష్టవం ప్రస్ఫుటంగా కనిపించేటట్లు ఏ నైలానో షిఫానో ధరిస్తే మాలోమే గుసగుసలు ప్రారంభమవుతాయి. పేరంటానికిగాని మరి ఏయితర సందర్భాలలోనయినా పదిమంది కలుసుకుంటే ఎవరెక్కువ పాశ్చాత్య పద్ధతులలో నవనాగరికంగా తయారయారో పోటీ. ఒకరిస్టువాచీ యేపదిమంది పదిరకాలుగా పెట్టుకొని తన అతినూతనమయిన ఫేషనని ఎవరికి వారే బోరవిరచుకొని నడుస్తారు. సిరి అబ్బదుగాని చిడుమబ్బుతుందన్నట్లు పాశ్చాత్యుల తెలివితేటలు లేకపోయినా యీ(అ) నాగరికత మాత్రం బాగా జీర్ణించుకుపోయింది. ఇవన్నీ ఎందుకంటె ఒకరేమయినా అనుకుంటారని ఎవరూ ఏ పని మానరు.

నాకయితే కొంతమట్టుకు ఆనాగరికత యిష్టమేకాని పరిస్థితులనుకూలంగా వుండాలంటే ఆమెకు సపోర్టివ్వాలి. మీలో చాలా అభ్యుదయ భావాలున్నాయి, పాశ్చాత్య నాగరికతను పారద్రోలి మనసాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను మెరుగులు దిద్ది రాచబాటలో పరుగెత్తించ చెయ్యడానికి దీక్షాకంకణం కట్టుకున్నారన్నమాట. సెబాష్—మీలాటివారొక్కరు స్త్రీజాతిని సముద్ధరించగల వారుంటే వారు మీకు సర్వదా కృతజ్ఞులుగా వుంటారనడానికి సందేహంలేదు. అన్నానామెతో.

మీరుకూడ నలుగురిని చేర్చి మీలోకూడ చైతన్యము కలుగజేసి ఒకదారికి తీసుకురాగల బాధ్యత మీది. యీవిషయంలో నాకన్నివిధాలా సహాయం చేయుమని ప్రార్థిస్తూయున్నాను.

తప్పకుండా మీకిష్టమయితే శాశ్వతంగా కూడా మీబాధ్యతలలో పాలుపంచుకోడానికి సంసిద్ధుడనే. తనబాధ్యతనప్పుడే నిర్వర్తించునట్లు సంతృప్తి పొందాడు. పాపం చాలాసేపు మిమ్మల్ని వుంచాను—యికవెళ్లిరానా ?

పర్వాలేదండీ. ఎందుకు పిలిచానో అదిచెప్పలేదు పోనీయిామారు కలిసినప్పుడు చెపుతాలెండి.

ఏమిటోయ్ ప్రకాశం యికముందు నెల్లాళ్లదీకూడా యిప్పుడె మాట్లాడి నట్లుంది ? ఏమిటి ఎజండా ?

చాల్లే, వూరుకోండి. మీకదంతా అధిక ప్రసంగం.

మాకది అధిక ప్రసంగమే కాని శ్రీవారికి యీ వుత్తరం యింటి దగ్గరనుండి వచ్చినట్లుంది. చిత్తగించండి.

కొంపతీసి వీక్లీయింటికి రాయలేదుకదా! అనుకోకుండా యీలావుత్తరం వచ్చిందేమని మొదట కంగారుపడ్డా విప్పిచదవక తప్పదు కనుక తన తల్లితండ్రి తనను చూడాలని వుందని తెలిసికొని, అవును మరి రెండేళ్లయింది యింటికి వెళ్లి చూడాలని వుండదూ! అని సంతృప్తిగా నవ్వుకున్నాడు.

ఎదురెదురుగా ఎంతకాలం హాయిగా యుగమొక క్షణంలా గడిపినా తాత్కాలికపు ఎడబాటులో అనిర్వచనీయమైన బాధ ననుభవించడం సహజం. కాని మళ్లా కొన్నాళ్లకు తిరిగి కల్సుకునే దాకా గతానుభవ మేఘాలురోజు కొక్కసారైనా మనో వీధిలో చల్లగా వర్షిస్తాయి. యింటి దగ్గరున్నా ప్రకాశానికి అస్తమానమూ యిదే తపస్సు.

లలితకూడా యిలాగే వుంటుందేమో అనుకొంటాడుటాడు.

ప్రకాశం ఆరోగ్యంగా క్షేమంగా యిల్లు చేరుకున్నందుకు తల్లి మనసులో ఉప్పొంగిపోయింది. ప్రతి దినం దీపారాధనలే. ప్రమోషన్ రావాలంటే ఒక్క పై అధికారిని మెప్పిస్తే చాలుకాని,పేరు పేరునా దేవుళ్లందరికి మొక్కుబడులు చెల్లిస్తే కాని తలపెట్టిన పని సానుకూలంగా నెరవేరదని పిచ్చి తరతరాల మనలో పాతుకుపోయింది. దాని ఫలితమే యీ నిత్య దైవారాధన.

• • •

రా, అమ్మా! రా, యిదేనా రావడం క్షేమంగా వున్నావా? యింత చిక్కిపోయావేం? పరీక్ష బాగా రాశావా? అని లలిత తండ్రి శ్రీనివాస రావుగారు ప్రశ్న పరంపరలు కురిపించారు.

బాగానేవ్రాశాను నాన్నా యిక రిజల్ట్సుకూడా త్వరలోనే రావచ్చు.

లలిత ఒంటరితనం బాగా ఫీలవుతూంది.ఏమీ తోచదు. కాలం గడపడానికి అన్ని రకాల పుస్తకాలు చదువుతూంటుంది. ట్రాజడీలంటే చాలా యిష్టం. ఆరోజే తను కొని తెచ్చుకున్న నవల చదువుతూంది. కథ మాంచి రసపట్టులో వుంది. విధిలేక విడవలేక ప్రేమికులు తాత్కాలికపు ఎడబాటుకు గురి అవుతారు. ప్రేయసి విరహం చదువుతూంటే అబ్బ! ఒళ్లు పులకరిస్తూంది. క్షణం పాటు అర్ధనిమీలిత నేత్రాలతో తల పంకించింది. ఒక్కసారి పమిట సర్దుకుని సిగ్గుతో తన్మయత్వం చెందుతుంది.తనకెందుకీ మధురానుభూతులునిజంగా ప్రకాశాన్ని ప్రేమిస్తున్నదా? అవును అతనికేం తక్కువ. అందగాడు, చదువుకున్నవాడు ఉన్నత భావాలుకలవాడు, చక్కని అభిరుచలు, మనసిచ్చి మాట్లాడుతాడు. అంతకన్నా జీవితంలో కావలసినదేమిటి? పూర్వ సంఘటలన్నీ తల్చుకుంటూ ఆ ఆనందానుభూతులలో ప్రేమ సాగరంపై పూల తెప్పయితే తేలిపోతూంది. రాకెట్టునేనా అరికట్ట గలమేమో కాని మనస్సు కదీలేదు కదా!

అమ్మా లలితా వంటయిందిట భోంచేద్దామా

ఆఁ వస్తున్నా నాన్నా! అని యీలోకంలో పడింది లలిత.

• • •

ఒకనాడు మాటల సందర్భంలో తల్లి ప్రకాశంతో నాయనా చదువయిపోయిందికదా — కమలని చేసికొని ఒక యింటి వాడవయితే మా బాధ్యత నిర్వర్తించిన వాళ్లమవుతాము మామయ్యకూడా తొందర పడుతున్నాడు ఏమంటావు లని అడిగింది.

ప్రకాశం మవునం. తన వుద్దేశాన్ని వెంటనే తెలియపర్చలేకపోయాడు. అప్పుడే వచ్చి పది రోజులైంది. ఏమీ తోచడం లేదు. రిజల్ట్సింకా రాలేదు. పెళ్లి చేసుకోమని వూరికే యింట్లో నాకిపోస్తున్నారు.

ఒబ్బాయ్, ప్రకాశం మీ స్నేహితుడెవరో శుభలేఖ పంపినట్లున్నాడు యిదిగో.

ఆత్రుతగా విప్పిచూశాడు ప్రకాశం. చి ప్రసాద్‌కు చి. సౌ. లలిత నిచ్చి............. అనుకున్నంత పనీ చేశాడు. ప్రసాద్ అని కుప్పలా కూలిపోయాడు. జీవితమంతా వెచ్చించి చివరకు సాధించగలుగుతున్నామనే సంతోషంతో డాక్టరేట్ బిరుదుకోసం సమర్పించిన థీసిస్ తిరిగి వచ్చినట్లు ఫీలయాడు. మనసారా అనుభవించడానికి చేతిలో పండు పెట్టి తినబోయే ముందు చేయి తెగగొట్టి నప్పుడు కలిగే బాధ ననుభవిస్తున్నాడు.

ఎలక్షన్‌లో పూలమాలొకరికి, ఓటొకరికి వేసినట్లు యీ ఆడవాళ్లంతా యింతే మనసొకచోట మనువొక చోట.

ప్రకాశం పూర్తిగా మారిపోయాడు జీవితం మీద విరక్తి మొదలైంది. పరీక్షా ఫలితాలు తెలిసే లోపున ఉద్యోగానికి దరఖాస్తులు పెట్టమని తండ్రి పదేపదే చెబుతున్నాడు. పెళ్లి చేసుకుని కోడలిని యింటికి తెమ్మని తల్లి చిరకాల వాంఛ. ఏమీ తోచక చెయ్యలేక హృదయావేదనలో కుమిలిపోతున్నాడు ప్రకాశం.

ఎవరికీ జవాబివ్వడు. అంత మోసం, ఎవ్వరినీ నమ్మకూడదు అని మాత్రం గొణుక్కుంటాడు. తల్లితండ్రులెంత ప్రయత్నించినా, ఏ కారణం చెప్పడు. నవమాసాలు మోసి, కని పెంచి, పెద్దవాణ్ని చేసి,చేతికందుకొచ్చి నేడో, రేపోకోడలుకూడా రాబోతున్న సమయంలో ప్రకాశం వైఖరిచూసి తల్లిప్రాణం తల్లడిల్లిపోతూంది.

ఏమండీ! అబ్బాయి ఏమిటోలా వున్నాడు. యిలా వూరుకుంటే ఎలా పరిణమిస్తుందో? ఓనెల్నాళ్ళు అన్నయ్యదగ్గరుండివస్తే గాలిమార్పుకి కమల సమక్షంలో ఏమయినా, మనస్థిమితం కలుగుతుందేమో! అక్కడకు పంపించకూడదా? ఎవరేమి చెప్పినా వినిపించుకోలేని పరిస్థితిలో వున్నాడు ప్రకాశం. చివరకు తండ్రి బలవంతం మీద మేనమామగారింటికి హైదరాబాద్ వెళ్ళడానికి వప్పుకున్నాడు.

• • •

లలిత కాఫీత్రాగి, పుస్తకం చదువుతూ, ఏదో దీర్ఘాలోచనలో పడింది.

అమ్మా లలితా! యిటు విన్నావా?

ఉలిక్కిపడి యీ లోకంలోకి వచ్చి ఏమిటి నాన్నా' అంది.

ఎవరో ప్రకాశరావట, మొన్ననే పరీక్ష వ్రాసి యిచ్చి యింటికి పోయాక తల్లితండ్రులు పెళ్ళిసంబంధం తెచ్చారట! అతనొక అమ్మాయిని ప్రేమించాడట. ఆమె మనసులో మాట తెలుపక పోయినా, ఆమెను అన్యాయం చెయ్యలేక, తల్లిదండ్రులను కాదనలేక, తను ప్రేమించిన అమ్మాయిని పొందలేక పోయినందుకు ఆత్మహత్య చేసుకున్నాడట.

ప్రతిమాటను చివరికేమవుతుందో అన్న సంభ్రమాశ్చర్యాలతో చెవులు రెండూ యిటే కేంద్రీకరించి, వింటూ,చివరకు ఆత్మహత్యఅనగానే ఆమె గుండెల్లో పిడుగుపడ్డట్లయింది. క్షణకాలంస్పృహతప్పినట్లు ఫీలయింది. కొందరు మగవాళ్ళలో వున్న దుర్బలత్వమే యిది. అంతలా మనసిచ్చి అన్ని విషయాలూ మాట్లాడేవాడే, యీ మాటమాత్రం ఎందుకు చెప్పకూడదు? ఆడుదానిని నే నెలా అడుగుతాను? నాన్నమాత్రం నా మాట కాదంటారా? అతని తల్లిదండ్రులు మాత్రం వప్పుకోరా? యింతకీ విధి లిఖితం.

తనకు తెలియకుండానే అతనికి మనసిచ్చింది. దానిలోమరొకరికిస్థానంలేదు. ఆజన్మాంతం పెళ్ళి లేకుండా ఉండడానికే నిశ్చయించుకుంది.

మీరిజల్ట్సుకూడా వచ్చాయమ్మా,నీవు సెకండు క్లాసులో ప్యాసయ్యావు. మీ అమ్మవుంటే ఎంత సంతోషించునో! యిక నిన్నో యింటిదాన్ని చేస్తే, నే నిశ్చింతగా వుండవచ్చు.

లలిత పేపరు చూస్తూ,

ప్రకాశం ఫస్టుక్లాసులో పాసయ్యాడు.పాపం! పోయాక రిజల్ట్సు వచ్చాయి. ఎవరికెంత అనుభవమో యీ భూమిమీద.

పెళ్ళి కేం తొందరలేదు నాన్నా! కొన్నాళ్ళు ఉద్యోగం చెయ్యాలని వుంది. ముఖ్యంగా ప్రజాసేవ చెయ్యాలని వుంది. యీ విషయంలో మీమాట జవదాటినందుకు క్షమించండి.

శ్రీనివాసంగారు భార్య పోయినప్పటినుండి లలితని అల్లారుముద్దుగా పెంచారు. లలిత ఏమంటే అది జరిగి తీరవలసిందే యిన్నాళ్ళూ. యిప్పుడు ఎదురు చెబితే ఏం చేస్తుందో! స్త్రీలలో ఆత్మహత్యలు తక్కువే అయినా, ఏ లఘాయిత్యం చేస్తుందో!

సరేనమ్మా! సరేనమ్మా! నీ మాట ఏమయినా కాదన్నానా? కానీ యిప్పటికయినా ఒక యింటిదానివయితే, నా కర్తవ్యం నెరవేరిపట్టే.

• • •

స్త్రీ సంఘ సంక్షేమ సంస్థలో లలితకు వుద్యోగం యిచ్చినట్లున్నూ వారం రోజులలో విజయవాడలో చార్జి తీసికోమనిన్నీ లలితకు తెలియ పర్చ బడింది. స్త్రీ హృదయం ఎంత బలహీనమయినప్పటికిన్నీ కొన్ని సంఘటనలు కాలక్రమాన మరచి పోతుంది. మనో నిగ్రహం అలవరుచుకుంటుంది., అలాలేని పక్షంలో స్త్రీజాతే కరువయిపోయివుండేదేమో! లలిత డ్యూటీలో జాయినవడానికి నిశ్చయించుకొంది.

• • •

ఒక్కడూ వెళ్ల గలడో లేదోనని(యీస్థితిలో) తండ్రికూడా ప్రకాశంతోపాటు సెకండ్‌క్లాస్ కంపార్టుమెంటులో విజయనగరంలో ఎక్కాడు. ఒక్క దుస్తులలో తప్ప ప్రకాశం అన్ని విధాలా సన్యాసిని పోలి వున్నాడు. ఒక్కొక్కప్పుడుతండ్రే పోల్చుకోలేని పరిస్థితుల్లో వున్నాడు. దారిలో ఎన్ని అవాంతరాలు వచ్చినా గమ్యస్థానానికి సమయానికి చేరుకుంటానన్నట్లు నురగలు గక్కుతూ పరుగులు తీస్తూంది రయిలుబండి. ఎక్కింది మొదలు ప్రకాశందిక్కులు చూస్తూ మౌనంగా కూర్చున్నాడు. యింత చిన్నప్పుడేయింతవైరాగ్యమేమిటాని ఆపెట్టిలోని వారందరూ పదేపదే యితనివైపు చూస్తున్నవాళ్ళు కారణం తండ్రి నడిగి తెలిసికొన్నారు.

ఏలూరులో యీ కంపార్టుమెంటులోనికి ఒక అమ్మాయినీలిచీర, తెల్లని బ్లౌజుమెడలోఒక్క పేటగొలుసు, జడలో ఒక్కటే ఒక్క మందార పువ్వు పూర్తిగా విచ్చుకొని యిక అప్పుడే వాడనారంభిస్తూందా అన్నట్లుంది.నీరసంగా వుంది. కళ్ళు లోతుకు పోయినాయిట్టే ఆకర్షించేశక్తి వుంది. ఎందుకో ప్రకాశం ఆమెకేసి చూచాడు ఆమె చూపులు ఎంతో దీనంగా వున్నాయి. తనకు తెలియ కుండానే తన హృదయం ఆవేదన పొందుతూంది. తనని నమ్మించి ఎందుకింత మోసం చేసిందా అని అడుగుదామనుకున్నాడు. యీ మోహంలో పడకూడదు. పైగా ఆమెపరొకరి సొత్తు.పరస్త్రీ తల్లి వంటిది. మళ్ళీ ఆటు తిరిగి చూడలేదు.పెళ్ళయిందో లేదో మరొక్కసారి చూదామన్న కుతూహలంకూడాలేదు లలిత పదేపదే యితనివైపు చూస్తోంది. పోయిన వస్తువేదో దొరికినట్లు సంతృప్తి కలుగుతున్నది. కాని పోయినవస్తువేదో జ్ఞాపకం రావడంలేదు. ఎవరో పోల్చుకోలేకుండా వుంది.చాలా ఆందోళన పడుతున్నది.

రైల్లో వారిమాటలనుబట్టి అతను ప్రకాశమని తెలుసుకుంది. హృదయం కుమిలి కుమిలి ఏడ్చింది.అయ్యో! ప్రకాశం పోయాడని వార్త వచ్చింది—అతనెవరో ఎంత అపార్థంచేసికున్నాను. ఘోరంగా నిందించాను, అనకూడనిమాటలన్నాను, మంచి చెడ్డలు తెలిసికోకుండా నోరు జారానే అని వాపోయింది.ఆనాడే అన్నీ వివరంగా తెలిసికుంటే అతనీస్థితికి రాకుండా వుండునేమో? అయినా అతనీ స్థితికి రావడానికి కారణం వూహించలేక పోయింది. తనతనిని అర్థంచేసి కొనేందుకుఅతనీ యీస్థితికి రావడానికి ఆమె కారకురాలని కాళ్ళ మీద పడి క్షమాపణ భిక్ష వేడుకొని, ఆరిపోతున్నప్రేమ జ్యోతిని పునః ప్రకాశింప జేసితమ జీవితాలు నందనవనంచేసి కుందామనుకుంది. అతని ప్రేమరసమేఘ మెదుదాయం వర్షిస్తే

తోడువారిన తన జీవిత వృక్షం తప్పక చిగు రిస్తుందనుకుంది.

కాని అవి వర్షించని మేఘాలయితే. ......

ఊహూ తనంతట తాను క్షమార్పణ వేడు కొంటే అలుసయిపోదూ. జీవితంలో సుఖాలకు దూరమవడానికి ఏనాడో నిశ్చయించుకుంది.

విజయవాడలో రైలాగగానే మరొక్కసారి ప్రకాశంవంక చూడకుండ దిగలేక పోయింది. స్టేషన్‌దాటి రిక్షాను పిలిచింది వూళ్ళకెళ్ళడానికి.

లలితా! ఏమిటా పంకుపట్టు. ఆడదానికింత తొందరపనికిరాదు. సమయం మించి పోలేదు. యిప్పుడయినా నీహృదయం విప్పి చెప్పుకొని పొరపాటుంటే సర్దుకో, లేక పోతే జీవితమంతా సుఖానికి దూరమవుతావు.

మరేం పర్వాలేదు. ఎంతయినా స్త్రీని ఋుం దిలా ఆడుగుతాను. యింతకాలానికి కన్పించాక పాత పరిచయం ఎక్కడకు పోతుంది. ఒక్కమా రయినా పలుకరించాడా?పరిస్థితులిలా మారడా నికి కారణం తెలిసికోసేందుకు తానిచ్చాడా?నే మాత్రం ఎందుకు మాట్లాడాలి.

మూర్ఖత్వం మాను లలితా, అనవసరంగా కష్టాలు కొనితెచ్చుకుంటున్నావు.యిలా అనగానే సరికాదు యిక జీవితాంతం కుమిలి ఏడుస్తావు. మించిపోయిందిలేదు. ఎవరు ముందయితేనేమిటి ఒకరినొకరు అర్థంచేసికొని జీవితాలు సుఖవంతం చేసికొండి.చేజేతులానీజీవితకుసుమాన్ని నలిపి పార వెయ్యకు.. వెళ్ళు... .వెళ్ళు.

లలిత మొండిపట్టుఅంతరాత్మ ప్రబోధాన్ని అధిగమించలేకపోయింది. ఎరుగుపరుగున ప్లాటు ఫారం మీదకు వెళ్ళింది. యింతసేపున్నా సమ యాన్ని సద్వినాయోగంచేసికోలేదు. ఇక యిక్కడ నాపనయిందని లన్నట్లు రైలు ఒక్క కూతతో అప్పుడే బయలు దేరింది.

బాధలన్నీ జీర్ణించిపోయాయి. హృదయా వేదన అవధులు దాటి వ్యక్తపరచలేనట్లు జీవచ్ఛవంలా నిలబడిపోయింది. అలా ఎంతసే పుందో? అమ్మాఏబండికెలతారుఅనిపోర్టరు అడిగే దాకా యీ లోకంలో లేదు. నాక్కావలసినబండి యింకారాలేదు అనీ గొణుక్కుంటూ పోయింది.

డ్యూటీలో జాయినయి వారంరోజులయింది. ఏమీ హెచ్చరికలేదు. లంతా ఆందోళగా వుంది లలిత. పోనీ ఏదయినా పుస్తకం చదువుదామని తను తెచ్చిన పుస్తకాలలో ఒకటి తీస్తుంటె అందులో యిండి ఒక శుభలేఖ జారిపడింది. లది ఏమిటోనని ఒకసారి విప్పిమాసింది. అది ప్రసాద్ పెళ్ళి శుభలేఖ.....అంతా అర్థమయింది. లలితకు. తల బాదుకుఏడ్చింది. ముందు వెనుకలు ఆలోచించకుండా అర్థంలేని అపార్థాలతో జీవితా లను నాశనం చేసుకున్న అభాగ్యులం. చెయ్యిజారి పోయింది. అంతా దైవసిర్ణయం. విడిన దారులు కలియడం, వాడినపువ్వు వికసించడం రెండూ ఒక్కసారే. అహా....హా హా అని వెర్రి నవ్వు నవ్వింది.

• • •

ఏమి? పరస్త్రీ అయితే మాత్రం పలుకరించ వచ్చునుగా. కాని తన హృదయంలో యీమె విషయంలో మరొక రకమయిన బంధుత్వాన్ని సృష్టించుకోలేక పోయాడు ప్రకాశం. తనది తప్పయిందని ఒప్పుకుంటుందని ఆశించాడు. తన హృదయానికి గాయంపై తిరిగి గాయం తగిలి నందుకు పూర్తిగా జీవితంమీద విరక్తి కలిగింది. యిక పాడుకూపంనుండి శాశ్వతంగా తొలగిపోదా మని తలపోస్తున్నాడు.

గాలిమార్పు కలిగినా కమల పరిచర్యలలోపం లేకపోయినా నానాటికి ప్రకాశం పరిస్థితి అధ్వాన్న మవుతున్నదేకాని మెరుగు కన్పించలేదని తండ్రి క్రుంగి క్రుశించి పోతున్నాడు. జీవితం మీద విరక్తి కలిగిన తనిక ఎవ్వరికోసమూ జీవించనక్కర లేదనుకున్న ప్రకాశంనికిదే ంపట్టలేదు. అప్పు డప్పుడు దగ్గుచాలా తీవ్రంగా వస్తూంది. సర్దు కొనేసరికి చాలాసేపు పడుతోంది. శరీరమంతా ఎన్ని ఎముకలతో తయారయిందో సుళువుగా లెక్కపెట్టగలిగినంతక్షీణదశకివచ్చాడు. ప్రకాశం. ఒకనాడు దగ్గు తెరలు తెరలుగా రోజాకంటే పుష్పతంగా వచ్చింది. దగ్గి, దగ్గి నాన్నా! అని పిలిచాడు.

ఏంబాబూ! ప్రకాశం ఏం కావాలి.అని తండ్రి పదేపదే అడుగుతున్నాడు. పాపం ఆయనకేంతెలుసు ప్రకాశం మరి జవాబివ్వడని.

ప్రకాశం మరణానికి కారణం వూహించిన శంకరం ప్రసాద్‌తో, ఆనాడు నువ్వుపెళ్ళాడిన మీ మామయ్యకూతురులలితను తనుప్రేమించిన లలితే నని నమ్మి నిజానిజాలు నిశితంగా తెలిసి కొనేందుకు ప్రయత్నించకుండా జీవితాన్ని నాశనం చేసికున్న అభాగ్యుడని విచారించారు.పాపం లలితే చేస్తూందో ? అనుకున్నారిద్దరూ.

• • •

లలిత యాంత్రికంగ పనిచేస్తున్నదన్నమాటే కాని సంతృప్తి లేదు. ఓపిక దిగజారి పోతూంది. రెండురోజులు నుండి జ్వరం,వస్తూంది. అయినా పనిలో నికి వెళ్ళడం మానలేదు. జ్వరం తీవ్రత హెచ్చింది. వారంరోజులతర్వాత విషమ జ్వరమని తేల్చాడు డాక్టర్. రెండురోజులనుండి సంధికూడా ప్రారంభమైంది. లప్పుడప్పుడు మగతగా మాట్లాడుతుంది. క్షమించమంటుంది. ఎవరిని ఎందుకో అక్కడవారికెవ్వరికీ అర్థంకావడంలేదు. పూర్తిగా తెలివివస్తేనేగాని ఏ సంగతీ చెప్పలే నన్నాడు డాక్టర్.

ఆరోజు ప్రకృతి వాతావరణం భయంకరంగా వుంది. ఆకాశమంతా దట్టంగా నల్లనిమేఘాలతో నిండి ఏవేళప్పుడైనా ప్రళయం రావచ్చునట్లుగా వుంది. లలితకు కొద్దిగా తెలివివచ్చింది. తనకెలా గుందో తెలిసికొని యీపూటవిశేషాలేమిటని అక్కడివారినడిగింది. వింతయిన వేమీలేవు, అయినా యీ రోజుల్లోవార్తాపత్రికచదువుతా నని విశేషాలన్నీ అయాక ముగించేముందు "చేతి కందుకొచ్చిన కొడుకు ప్రకాశరావనే ఎమ్మేప్యాస్ యిన తను మనస్థిమితంకోసం హైద్రాబాదు మేనమామగారింటికి పోయి అక్కడహృద్రోగంతో మరణించాడు. అతని ఆత్మకు శాంతి కలుగుగాక' అని తల్లిదండ్రులు పేపర్లో వేయించారు.

అతనిదేవూరని అడిగింది లలిత?

సమాధానం విజయనగరం.

నిజంగా ప్రకాశంపోయాడు, అక్కడేనా నన్ను క్షమిస్తే ధన్యురాల్ని అని కళ్ళుమూసుకుంది. నిద్రపోతున్నప్పుడు లేపడమెందుకని ఆమె అక్కడి నుండి వెళ్ళిపోయింది.

డాక్టర్ పరీక్షించడానికి వచ్చి ఏమమ్మా ఆమెకు మందు యిచ్చారా అనడిగేడు. వున్న మోతాదు ప్రొద్దుటే అయిపోయింది. మళ్ళీ యిప్పుడు మందుకు వస్తానని చెప్పింది. రోగనాడి పరిక్షిస్తూ, తెలివిరాగానే మనలో పడిం దనుకున్నాను గాని, ఇంగ్లీషుమందులనే ధిక్క రిస్తుదనుకోలేదు. యీ జబ్బు, పాపం వృద్ధి లోకి రావలసిన అమ్మాయికాని రోగం వచ్చింది ఏం చేస్తాం అంటూ లేచాడు డాక్టర్.

వాతావరణం ప్రశాంతంగా వుంది. మబ్బులన్నీ చెల్లా చెదరయిపోయాయి.

లవి వర్షించని మేఘాలు.

★

## ప్ర క ట న

ఒక పుస్తకాల షాపు బయుట ఇలా వ్రాసిఉన్న బోర్డు ఉంది. "త్వరపడండి. కొద్దిపుస్తకాలే మిగిలి ఉన్నాయి., వాటిని కూడా చెదలు తిని వేసిన ఆశాభంగమును పొందుతారు."

• • •

సైన్సుమాస్టరు: గోపీ! అన్నిటికన్నా తేలికగా హరించిపోయే పదార్థమేమిట్రా.

గోపీ: మానాన్న పర్సులోని డబ్బండీ.

* * *

టీచరు: రెండవ ప్రపంచయుద్ధ మెప్పుడు జరిగిందిరా?

విద్యార్థి: మాతాత చచ్చిపోయిన నెల్లాళ్ళ కటండీ.

• • •

అతడు: ప్రేయసీ నిన్నెంతగా ప్రేమిస్తు న్నానో ఎలా చెప్పగలను.

ఆమె: ఎలా ఏమిటి? నోటితో.

## కుతూహలం

అర్ధరాత్రి సమయంలో కాలింగుబెల్ వి రీతంగా మ్రోగుతోంది. ఇంటి యజమాని విసుగ్గా లేచివెళ్ళి తలుపు తీసేడు.

"ఏం కావాలండీ" అన్నాడు ఎదుటి వ్యక్తిని చూసి.

"నేను మీప్రక్క ఇంటిలో ఉంటున్నానండీ. మీరు కొత్తగా కాలింగుబెల్ వేయించారుకదండీ అప్పటి నుండీ మా ఆవిడ ఒకటే గొడవ మా ఇంటికీ వేయించమని. ఎంత అవుతుందో కనుక్కుందామని." అన్నాడా వ్యక్తి.